26న శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

ముషీరాబాద్, ఆగస్టు 19: శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈ నెల 26న చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో శ్రీకృష్ణ వేషధారణ, సంగీత, శాస్త్రీయ, నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జి.కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే చిన్నారులు 23 లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని , వివరాలకు ఫోన్: 9494523562లో సంప్రదించాల్సిందిగా కోరారు.

20 నుంచి రాఘవేంద్రస్వామి ఆరాధానోత్సవాలు

కాచిగూడ, ఆగస్టు 19: బర్కత్‌పుర లింగంపల్లిలోని శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన సమితిలో ఈ నెల 20 నుంచి 22 వరకు రఘవేంద్ర స్వామి 353వ ఆరాధనోత్సవాలను నిర్వహించనున్నట్లు మేనేజర్ నర్సింహాచారి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. 22న చివరి రోజు విశేష రజత రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పురస్కారం..

చిక్కడపల్లి,ఆగస్టు19 : ప్రపంచ శాంతి సంఘం 75వ వార్షికోత్సవాల సందర్భంగా న్యూఢిల్లీ సుర్జీత్ భవన్‌లో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షతన సభ జరిగింది. ప్రపంచశాంతి సంఘం అధ్యక్షుడు పల్లబ్ సేన్‌గుప్తా, మాజీ అధ్యక్షుడు రామేశ్ చంద్రలు రాష్ట్రానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ కె.యాదవ్ రెడ్డికి పురస్కారం అందజేశారు. అదే విధంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిలకు అందజేశారు. ఈ సభలో సంఘం నేతలు వినోద్ రెడ్డి, కాచం సత్యనారాయణ గుప్తా, ముద్గల్, జస్పాల్ సింఘ్, డాక్టర్ శాంతి, డాక్టర్ జనార్ధన్, జీవ నాదం, ఖగోన్, బిను పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు రాఖీ కడుతున్న కార్పొరేటర్ పద్మవెంకట్‌రెడ్డి



గోల్నాకలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి ప్రశాంతి

ఆత్మీయానురాగాలతో రక్షాబంధన్

రాఖీలు కట్టిన అక్కాచెల్లెళ్లు.. బహుమతులు ఇచ్చిన అన్నాతమ్ముళ్లు

అంబర్‌పేట జోన్ బృందం, ఆగస్టు 19: ఆత్మీయతలు పంచుతూ.. అనుబంధాలు పెంచుతూ ప్రజలు ఇంటింటా రక్షాబంధన్ వేడుకలు సంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా శ్రావణ మాసం పౌర్ణమి రోజున రాఖీ పండుగ జరుపుకోవడం అనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా సోమవారం అంబర్‌పేట నియోజకవర్గంలోని అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ, తదితర ప్రాంతాల్లో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మార్కెట్లో రాఖీల దుకాణాలు జనంతో కిటకిటలాడాయి. మిఠాయి షాపుల వద్ద కొనుగోళ్ల రద్దీ కనిపించింది. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టారు. అందుకు ఆనందంగా తమ సోదరీమణు లకు బహుమతులను అందజేశారు. గోల్నాక క్యాంపు కార్యాలయంలో బ్రహ్మకుమారి ప్రశాంతి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కు రాఖీ కట్టారు. పలువురు కార్పొరేటర్లు తమ సోదరులకు రాఖీలు కట్టారు. గోల్నాక వీరన్నగుట్ట మహాశివాలయం వద్ద అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమిని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ పూజను జరిపి అందరు జంధ్యాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు ఎనుగంటి నరేందర్, అధ్యక్షుడు వర్కాల కృష్ణ, సంఘం ప్రధాన కార్యదర్శి చిలక శివకుమార్ , కోశాధికారి భీమనపల్లి అశోక్, ఉపాధ్యక్షులు కుందెన సత్యనారాయణ, గంగిశెట్టి సత్తయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ తీగల నరేందర్, ప్రతినిధులు పి.మధుసూదన్, గంగిశెట్టి మల్లేశ్, డివిజన్ అధ్యక్షుడు పి.దామోదర్, కడిగె శ్రీనివాస్, నక్క రమేశ్, ఇడెంయాదగిరి, కమల్‌రాజు, బింగి మల్లేశం, కోట వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

● మెహిదీపట్నం : రాఖీ పండుగను నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాల్లో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, మల్లేపల్లి, రెడ్‌హిల్స్, విజయ్‌నగర్ కాలనీ, లంగర్‌హౌస్, గోల్కొండ, టోలీచౌకి, నానల్‌నగర్, గుడిమల్కాపూర్ ప్రాంతాల్లో రాఖీ సందడి కనిపించింది. లంగర్‌హౌస్ డివిజన్ ఇబ్రహీం బాగ్‌లో బస్తీ వాసులు వినాయక దయానంద్ ఇంట్లో రాఖీ వేడుకలు నిర్వహించుకున్నారు.

బీఆర్ఎస్ నాయకుడు దుర్గాప్రసాద్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిలకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారిలు

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న సోదరి



బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డికి రాఖీ కడుతున్న మహిళామోర్చా కార్యదర్శి దశరథలక్ష్మి, తులసీ, రుక్మిణి, తదితరులు

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగేశ్ ముదిరాజ్‌కు రాఖీ కడుతున్న సోదరి

మెహిదీపట్నంలో..

పార్టీ కోసం పనిచేసేవారికి గుర్తింపు..

పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న సీనియర్ నాయకుడు ముఠా నరేశ్‌ను సోమవారం ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ విలీనంపై వస్తున్న వదంతులను నమ్మవద్దని సూచించారు.

– చిక్కడపల్లి, ఆగస్టు19

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజలకు అభివృద్ధి పనులు చేపట్టడానికి బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తున్నామని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం మల్లేపల్లి డివిజన్, ఆగాపురా ప్రాంతంలో ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్‌తో కలిసి ఆయన పర్యటించారు. వర్షాలు కురిసినప్పుడు ప్రజలకు ఇబ్బందులు లేకుండా జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

– మెహిదీపట్నం ఆగస్టు 19

అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి..

ప్రజలకు అభివృద్ధి పనులను నాణ్యతతో అందించడానికి అధికారులు కృషి చేయాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు.టోలీచౌకి చౌరస్తాలో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం జీహెచ్ఎంసీ స్టాండింగ్‌కమిటీ సభ్యులు, నానల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్‌తో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు చిత్రపటాన్ని బహూకరించారు. డ్రైనేజీ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

– మెహిదీపట్నం ఆగస్టు 19

తెలంగాణ ఉద్యమంలో కోదండరామ్ కృషి అమోఘం



ఎమ్మెల్సీ కోదండరామ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

రవీంద్రభారతి, ఆగస్టు 19: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రజల మద్దతు కూడగట్టి సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్, సాగర హారం వంటి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రొ.కోదండరామ్ దార్శనికతకు నిదర్శనమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల నిర్వహణలో ఇటీవల శాసన మండలి సభ్యునిగా ఎంపికైన కోదండరామ్‌కు ఆత్మీయ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిన్నారెడ్డి ..రెవెన్యూ ఉద్యోగులతో కలిసి కోదండరామ్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సమాజానికి కోదండరామ్ సేవలు అవసరమని గ్రహించిన తెలంగాణ ప్రభుత్వం ఆయనను తెలంగాణ శాసన మండలి సభ్యునిగా ఎంపిక చేసిందన్నారు. అనంతరం ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. సామ్యవాద నుంచి సమవాద రాజకీయాల్లో నుంచి ఎదిగి సామాజిక ఉద్యమాలకు బాసటగా నిలిచారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రామచంద్రానాయక్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ జాతీయ నాయకుడు కోదండరెడ్డి, ఉన్నత విద్యామండలి పూర్వ చైర్మన్ పాపిరెడ్డి, నజాప్‌అలీ , డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి , కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

శుభాకాంక్షలు..

కాచిగూడ,ఆగస్టు 19: స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతం వరకు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీకి సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ కోరారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తెలంగాణ టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్‌ను గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో మార్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర సత్యనారాయణ, నందగోపాల్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గం

సుల్తాన్‌బజార్,ఆగస్టు 19. ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ మేరకు సోమవా రం హనుమాన్ టెక్డీలోని బీసీ సాధికారత భవన్‌లో సమితి జాతీయ అధ్యక్షుడు భైరి వెంకటేశం మోచి ఆధ్వర్యంలో అత్యవసర రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా నీరగొండ బుచ్చన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాయల నర్సయ్య, చంద్రగిరి సత్యనారాయణ, టీఎస్ స్వామి, ఔషదం రవీందర్, కర్నె రామారావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా దొంబర దివాకర్, తల్వరే రమేశ్, మార శంకర్, మాల మాస్టిన్, సీహెచ్ వెంకటయ్య, మాదసి కురువ, కోశాధికారి ఉపదే సానధన్, మాంగ్ గారోది, రాష్ట్ర కార్యదర్శులుగా హర్షపాక శ్రీనివాస్, మాదిగ దాసు, దాసరి నాగ రాజు, మాల దాసరి, ప్రచార కార్యదర్శులుగా గడ్డం యాదగిరి, శాఖమూరి యాదగిరి, హోలియా దాసరి, సాంస్కృతిక కార్యదర్శులుగా నాగిళ్ల కిష్టయ్య మాస్టిన్, డాకూరి లింగయ్య డక్కలిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

అనంతరం వారికి నియామక పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో 57ఉప కులాల పోరాట సమితి నాయకులు, కుల సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రావణ సోమవారం, రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీ హరీష్ చంద్రీశ్వర్ మహాదేవ్ మందిర్‌లో రాజా హరిశ్చంద్రచే ప్రతిష్ఠించబడిన జ్యోతిర్లింగాన్ని గోషామహాల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆనంద్‌కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన కాశీనాథుని లింగానికి ఆయన కుటుంబంతో కలిసి అభిషేకం చేశారు. ఈ అభిషేకం కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత జితేందర్ తివారీ, తదితరులు పాల్గొన్నారు.

– అబిడ్స్, ఆగస్టు 19

వేర్వేరు రైళ్లల్లో దొంగతనాలు..

కాచిగూడ,ఆగస్టు 19: వేర్వేరు రైళ్లలో దొంగతనాలు జరిగాయి. ఈ సంఘటనలు కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నాయి. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మచిలీపట్నం ప్రాంతానికి చెందిన వీరన్ననాయుడు కుమారుడు నాగభూషణం మైసూర్ రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యలో బ్యాగు చూసుకునేసరికి అందులో ఉన్న ఖరీదైన సెల్‌ఫోన్ లేదు. అనంతరం ఆఫోన్ నుంచి రూ.లక్ష డ్రా అయ్యాయి. బాధితుడు నాగభూషణం కాచిగూడ రైల్వేపోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసును తదుపరివిచారణ నిమిత్తం బెంగళూర్ రైల్వేపోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు.

మరో ఘటనలో...

కర్ణాటక రాష్ట్రానికి చెందిన బాల కృష్ణ కుమారుడు వినాయక బీఎం కర్ణాటక సంపర్క్‌క్రాంతి రైల్లో కాచిగూడకు వస్తున్నాడు. మార్గమధ్యలో బ్యాగు చూసుకునేసరికి అందులో ఉన్న రూ.2640, క్రెడిట్, డెబిట్, కార్డులు లేవు. ఆదివారం వినాయక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం ఊబ్లీ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

బస్తీ దవాఖాన నిర్మించాలని వినతి..

చిక్కడపల్లి,ఆగస్టు 19 : గాంధీనగర్ డివిజన్, శాంతి యువజన సంఘం బస్తీలో ఖాళీ గా ఉన్న 40 గజాల స్థలంలో బస్తీ దవాఖానను నిర్మించాలని సోమవారం బస్తీ వాసులు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

శివాలాఘాట్‌లో శ్రావణమాస పూజలు

సిటీబ్యూరో, ఆగస్టు 19(నమస్తే తెలంగాణ): పురానాపూల్ మూసీ నదిలో ఉన్న చారిత్రక శివాలాఘాట్‌లోని శివాలయంలో శ్రావణ సోమవారం పూజలు ఘనంగా జరిగాయి. శ్రావణ సోమవారానికి పౌర్ణమి తోడవడంతో తెల్లవారుజాము నుంచే పెద్దఎత్తున భక్తులు ఆ లయానికి పోటెత్తారు. దీంతో శివాలాఘాట్ ఆలయం శివనామస్మ రణతో మారుమ్రోగింది. శ్రావణమాసం సందర్భంగా స్వామివారికి పెద్ద ఎత్తున భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వ హించారు. లక్ష్మణ్‌సింగ్ జమేదార్, అభిషేక్ గౌలేకార్, సాయియాదవ్, అమర్ సింగ్, రాకేష్‌యాదవ్, కిషన్ పటేల్, బల్వీందర్‌సింగ్ బృందం నిర్వహించిన మధ్యాహ్నం హారతికి వందల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. మహా హారతి అనంతరం అర్ధరాత్రి వరకు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

మెహిదీపట్నం ఆగస్టు 19 : ఆసిఫ్‌నగర్ దాయూబాగ్ హనుమాన్ బాలాజీ ఆలయం శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి 16 వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనం గా ప్రారంభమయ్యాయి. ఈ పూజలో నిర్వాహకులు ట్రస్ట్ అధ్యక్షు డు సత్యంచారి, ఉపాధ్యక్షులు సుదర్శనం, కార్యదర్శి రమేశ్, సహాయ కార్యదర్శి డి.శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్, బ్రహ్మోత్సవ అధ్యక్షుడు గొరిగె శ్రీనివాస్, కార్యదర్శి పవన్, రాంచందర్, అశోక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్మానం..

మెహిదీపట్నం ఆగస్టు 19 : గోల్కొండ కోట జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయం బోనాల కులవృత్తుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన తంగడ్‌పల్లి శివశంకర్‌ను సోమవారం మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సన్మానించారు. గోల్కొండ అమ్మవారి సన్నిధిలో ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అనురాగానికి, ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ..

కార్వాన్, ఆగస్టు19: రాఖీ పండుగ అన్నా చెల్లెళ్ల అనురాగానికి, ప్రేమానురాగాలకు, అనుబంధాలకు ప్రతీక అని కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గంజి రఘునాథ్ పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం కార్వాన్‌లోని మార్కండేయ భవన్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించి.. పద్మశాలి సంఘం అభివృద్ధికి, సమాజాభివృద్ధికి తమవంతు సహాయ సహకారం అందిస్తామని ప్రతిన బూనారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం..

ఇటీవల కార్వాన్‌లోని మార్కండేయ భవన్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కార్వాన్ పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎనుకున్నారు. ఈ క్రమంలో నూతన కమిటీ ప్రతినిధులతో కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఉత్తరపల్లి దయానంద్, తెలంగాణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్‌లు ప్రమా ణం స్వీకారం చేయించారు. ఈ క్రమంలో కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గంజి రఘునాథ్, ప్రధాన కార్యదర్శి ఉత్తరపల్లి దయానంద్, ఉపాధ్యక్షుడు జెల్దా జితేందర్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణం స్వీకారం చేశారు.

కార్వాన్ పద్మశాలి సంఘం అధ్వర్యంలో మార్కండేయ భవన్‌లో నిర్వహించిన రాఖీ పౌర్ణమి వేడుకల్లో ప్రతినిధులు

రాఖీ సందడి..

నాంపల్లి కోర్టు సీనియర్ న్యాయవాది, టీపీసీసీ కన్వీనర్ నరేంద్రకురుమకు రాఖీ కడుతున్న మంత్రి సీతక్క

అబిడ్స్ : రాఖీ పౌర్ణమి సందర్భంగా గోషామహల్‌లో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌కు రాఖీలుకట్టిన సోదరీమణులు

గోషామహల్‌లో భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావుకు రాఖీ కడుతున్న సోదరి

చిక్కడపల్లి : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి

చిక్కడపల్లి : మైనార్టీ నాయకుడు మహమూద్‌కు రాఖీ కడుతున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

అభివృద్ధి పనులు చేపట్టాలి

మెహిదీపట్నం, ఆగస్టు 19 : ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ మిర్జా రహమత్ అలీ బేగ్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ , సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఎంఐఎ అధ్యక్షుడు , హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను మంత్రి వెంకట్‌రెడ్డికి అందించి.. చర్చించారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి డివిజన్ కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఫొటోగ్రాఫర్ ఆత్మహత్య

నవీన్(ఫైల్)

మెహిదీపట్నం ఆగస్టు 19: ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ ఫొటోగ్రాఫర్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రశాంత్‌నగర్ ఎంసీహెచ్ మైదానం సమీపంలో నివసించే నవీన్(25) ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆర్థిక ఇబ్బందులు అధికం అయ్యాయి. దీంతో మనస్తాపానికి గురైన నవీన్ సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

రైలు ఢీకొని మహిళ మృతి

కాచిగూడ,ఆగస్టు 19: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్‌లోని సర్కార్‌పేట ప్రాంతానికి చెందిన కావరయ్య భార్య పొట్ల బాలమ్మ(60) యాకత్‌పుర-డబీర్‌పుర రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.